గ్రామఫోను రికార్డు

శ్రీ కొమ్మూరి వేణుగోపాలరావు

ఆయనతో నాకు పరిచయం చాల విచిత్రంగా జరిగిందని చెప్పక తప్పదు. ఒకరిద్దరు స్నేహితులు ఆయన్ని చూపించి "ఆయన గొప్ప రచయిత"అని చెప్పేవాళ్లు. రచయిత అని ఎప్పుడయితే తెలిసిందో ఆయనతో స్నేహంకోసం వుబలాటపడ్డాను అనుకున్నట్టే త్వరలోనే ఆయనతో పరిచయ భాగ్యం లభించింది.

అసలు జరిగిన సంగతేమిటంటే ఒక రోజున నేను యిండియన్ కేఫ్‌కి వెళ్లి ఉదరాన్ని భారంచేసి బిల్లుతీసుకుని బయటకి వచ్చి డబ్బుకోసం జేబులో చెయ్యి పోనిచ్చేటప్పటికి ఒక పెద్ద చిరుగు తగిలింది. దాంతో గుండె కొట్టుకోవటం మానేసింది. టేబిలుమీద బిల్లు పెట్టి ఎంతసేపటికీ డబ్బు రానియ్యక పోయేటప్పటికి అప్పటికప్పుడే అయ్యరు వురిమి చూస్తున్నాడు. ఇక అయ్యరుగారికి క్షమాపణలు చెప్పుకుందామని చేతులు జోడించబోతుండగా కుడి భుజంమీద భారమయిన చెయ్యి పడింది. ఎవరా అని వెనుదిరిగి చూస్తును కదా ఆయనే. చిరునవ్వుతో "నేనిస్తానులెండి" అని జేబులోంచి రూపాయినోటు తీసి అయ్యరుకిచ్చి తిరిగివచ్చిన చేడకాసును పాంటుజేబులోకి జొనిపి బయటకు నడిచాడు. సిగ్గుపడుతూ నేనాయన్ని అనుసరించాను.

ఇద్దరం కొంతదూరం నడిచాం. చివరికి ఆయనే అన్నాడు "ఏం ఫర్వాలేదు లెండి. మానవులమయి పుట్టినతర్వాత ఒకరికొకరు తోడ్పడుతూ వుండాలిగదా."

నేను ఖడియంగా నవ్వాను. "మీరు యివ్వాళ చేసిన సహాయం మరిచిపోలేను" అన్నా.

"దానికేముంది లెండి. నాకు అవసరం వస్తే రేపు మీరు సహాయంచేయరూ?" నవ్వాడు. "అవునవును" అన్నా విధిలేక.

ఆ కనబడే డాబానే మాది. మా ఇంటికి రండి అని ఒక చిన్న డాబాను చూపించాడు.

ఇద్దరం వాళ్ల యింటిని చేరుకున్నాము. ముందు గదిలోకివెళ్లి కూర్చున్నాం. అక్కడ రెండు సోఫాలు, ఒక మూల గ్రామఫోను అంతే. అంతకంటే మరే సామగ్రి లేదు. వెళ్ళి వెళ్లంగానే గ్రామఫోను తీసి బారిస్టరు పార్వతీశంలోని "పోయిరా ప్రియుడా లండన్" అన్న పాట పెట్టాడు. చెవుల్లో పట్టిన తుప్పంతా వదిలిపోయింది. పదేళ్లనాటి సంగతులన్నీ జ్ఞాపకం రాసాగినయి.

"నాకు గ్రామఫోనంటే మహాయిష్టం."

ఏమనాలో తెలీక తలూపాను.

"అందులోనూ పురాతనవు పాటలంటే చెవి కోసుకుంటాను."

"దానికేముంది లెండి. పుర్రెకో బుద్ధి, జిహ్వకో రుచి అన్నారు పెద్దలు" అన్నాను.

"అలా అనకండి. పెద్దల కేం తెలుసు? పురాతనవు సాంగ్సులో ఎంత అందం, ఎంతసౌఖ్యం! నేను రోజుకు ఆయిదారు గంటలు గ్రామఫోనుతోనే గడిపివేస్తాను. నా దగ్గరున్న రికార్డులన్నీ చూపమంటారా?"

వచ్చేంతపని జరిగింది. "ఇప్పుడు ఎందుకులెండి! శ్రమ" అన్నాను సంబాళించుకుని.

లేవబోతున్న వాడల్లా కూర్చుని అన్నాడు "శ్రమేముంది లెండి. శ్రమ అనుకుంటే మనం ఏపని చెయ్యలేము...అయినా సరే లెండి వద్దన్నారుగా."

హృదయం శాంతించింది. ఒకసారి గది నాలుగువయిపులా కలయజూశాను. అప్రయత్నంగా నా చూపు ఆయన కూర్చున్న సోఫాక్రింద సగం తొంగి చూస్తున్న బ్రౌను పేపరుమీద పడింది చటుక్కున తీశాను. ఏదో గేయం. మొదటి రెండుపక్తులూ కొంచం అర్థమవుతున్నాయి. మిగిలినవన్నీ కొంకిరిచింకిరిగా వున్నాయి.

"మీరు కథలు రాస్తారుటగా?"అడిగా. [illegible] అన్నాడు. "ఏదో లెండి. కథలకన్నా గేయాలు ఎక్కువగా రాస్తాను"

"బాగుంది" అన్నా.

ఆయన అప్పుడే ముగిసిన రికార్డు తీసేసి "ప్రేమరో జగతి" దంచుతున్నాడు.

"అతి మధుర మధుర ప్రేమ."

"మధురంగా వుండికదండీ"

"అవునవును"

"ఇక వస్తా" లేచా.

"అప్పుడేనా? రెండు రికార్డులు విని వెళ్లండి"

"ఇంకెప్పుడయినా వింటాను లెండి. కాస్త అర్జంటుపని వున్నది."

సరే మీ యిష్టం. ఎప్పుడయినా వస్తూ వుంటారుకదూ"

'అలాగే' అని బయటకు వచ్చేశాను. అంతకుముందు అతనిమీదనున్న అభిప్రాయాలు తొలగిపోయి నూతనాభిప్రాయాలకు చోటిచ్చాయి. నాకు అసలు ఎక్కువగా స్నేహితులు ఒకరిద్దరు వున్నా సాయంత్రంపూట అరుదుగా కలవరు. అందువల్ల కాలక్షేపం కోసమయినా అతనితో స్నేహం చేయాలనుకున్నాను.

రెండు నెలలు గడిచాయి. మా యిద్దరి మధ్య దోస్తీ బాగా కుదిరిపోయి ప్రతిరోజూ సాయంత్రం అతన్ని కలుసుకుంటూ వుండేవాడిని, అతనితో కాలక్షేపం చాల విచిత్రంగా వుండేది. గంటలు నిమిషాల్లాగ గడిచేవి.

అతని పేరు. వి. ఎస్. జైన్. మొదటి సారిగా ఆ పేరు విన్నప్పుడు తెల్లబోయాను. కాని అతనే చెప్పాడు తల్లి

(12-వ పేజీ చూడండి)

నపుంసకతైలం

అంగ, నరములు బలహీనత పొంది చిన్నదైన, తిర్గి యథాప్రకారమై పూర్తి సౌఖ్య మనుభవించుటకు 45 యేండ్ల ప్రఖ్యాతి చెందినది.

1 సీసా రూ. 10/ వి. పి. రూ 1-0-0.

డా॥ రత్నం సన్స్ మెడికల్ హాల్
మలకపేట బిల్డింగ్స్,
హైద్రాబాద్, దక్కన్.

గ్రామఫోను రికార్డు

(8-వ పేజీ తరువాయి)

దండ్రులు పెట్టినపేరు వెంకటసుబ్బారావు. ఇంటి పేరు జైనులు. నవీననాగరికత ప్రకారం అలా మార్చుకున్నాడు. అన్ని విషయాల్లో ప్రాచీనపద్ధతుల్ని కనుకరిస్తూ యీ పేరు విషయంలో నవీన సాంప్రదాయాన్ని ఎందుకు అవలంబించాడా? అని సందేహం వున్నా అడిగితే బాగుండదని వూరుకున్నాను

ఒకరోజు సాయంత్రం అతని యింటికి వెళ్లాను. డ్రాయింగ్ రూమ్‌లో కూర్చుని ఏవో రికార్డులు దంచుతున్నాడు. అవి అంతవరకూ విని వుండను. బహుశా నేను జన్మించకముందు వచ్చిన సినిమాలలోవి అయివుంటాయి.

"ఇవాళ క్రొత్త రికార్డులు తెచ్చాను" అన్నాడు.

"పెట్టండి" అన్నా.

"ఇప్పుడు నేను పెడుతున్నవి అందులోవే శాంతా ఆప్టే పాడింది. చాల బాగుందికదూ."

"అవునవును" అన్నా వినలేక బాధపడుతూ.

"ఇవాళ మీతోపాటు షికారు రానందుకు క్షమించాలి."

"ఏం?"

"క్రొత్త రికార్డులుకదూ! వీటిని వదిలి రాలేను"

"పోనీలెండి. నేను వెళ్తాను."

"పోనీ మీరు కూడ రికార్డు వినకూడదూ!"

"ఎందుకు లెండి. ఊ.. అయితే యింక వెళ్తాను" అని లేచి వచ్చేశాను. అయిదారు అంగలు వేసి వుంటాను. అంతలో ఆయన వెనకాలనుంచి పిలిచాడు. వెనక్కి వచ్చాను.

అన్నట్టు మిమ్మల్ని చాలకాలనుంచీ అడుగుదామనుకుంటున్నాను. మీ యింట్లో ఏమయినా రికార్డులున్నయ్యా?"

చచ్చాను ఆ సమయంలో యమునిముందు నిలబడివున్న అపరాధిలాగ వుంది నాపరిస్థితి. ఏమయినా అబద్ధమాడలేక పోయాను.

"ఏవో.. వున్నయి" అన్నా.

ఆయన ముఖంలో చిరునవ్వు మెరిసింది. "ఇంతకాలంనుంచీ చెప్పలేదే మండీ? రేపు ఒకసారి తెచ్చిపెడతారూ?" అన్నాడాయన.

నాదగ్గిర గ్రామఫోనున్నమాట నిజం. అదయినా అర్ధాంగి పోరుపడలేక కొన్నానేగాని నాకిష్టముండి కాదు. సరే ఫోనున్న తర్వాత రికార్డులంటూవుండాలి కదా! అందువల్ల అర్ధాంగిమాట కెదురు చెప్పలేక, విధిగా బ్యాంక్ ఎకౌంటులోంచి నూట యాభయిదాకా తీసేశాను. ఇది అయిదేళ్లనాటిమాట. ఆ తర్వాత గ్రామఫోను మూలకు చేరింది. ఎందుచేతనంటే దాని స్థానే ఫిలిప్సు రేడియో వచ్చి ఆక్రమించుకుంది.

అంత పాత రికార్డులు యివ్వడానికి సిగ్గేసి చిన్న అబద్ధమాడాను. "పాతవి లెవ్వండి. కొత్తవి"

అతనిముఖ కవళికలు కొంచం మారాయి. సంతోషించాను. కాని యింతలో కథ అడ్డంతిరిగింది.

"పోనీలెండి. క్రొత్తవంటే ఎంత అయిష్టమయినా పెట్టుకోకూడదని నియమం లేదుగా. ఎందులోవి వున్నాయి?"

మహా చిక్కులో పడ్డాను ఈ చిక్కును విడదీసుకోవటం ఎలానో అర్థంగాక "బర్సాత్, ప్యార్ కీజీత్..." అన్నా.

"సరేలెండి. రేపు సాయంత్రం వచ్చేటప్పుడు పట్రండి" అని లోపలికి వెళ్ళిపోయాడు.

తల దిమ్మెక్కిపోయింది. ఒక చిన్న అబద్ధం ఎంత పనిచేసింది? అందుకనే కాబోలు ఒక అబద్ధాన్ని కప్పిపుచ్చటానికి నూరు అబద్ధాలు ఆడాలంటారు. అలా అయినకూడ కప్పిపుచ్చలేకపోయాను. అయితే యిప్పు డెలాగ? రికార్డులకోసం అబద్ధాన్ని

ఒప్పేసుకోవటమా? లాభంలేదు. మరి రికార్డులు యీయనకు తెచ్చియియ్యాలా? అది ఎలా సంభవం? అంటే క్రొత్త రికార్డులు కొని తెచ్చియ్యాలన్న మాట. ఈ పీడా అంతా లేకుండా వున్న యదార్థం చెప్పేస్తే బాగుండేది కదా?

ఎలా అయితేనేం యిల్లు చేరుకున్నాను. బుర్రంతా పాడయిపోయింది. సరే చివరికి ఒకటే నిశ్చయించుకున్నాను. మరునాడు వుదయమే బజార వెళ్లి ఆ రెండు సినిమాల్లో రికార్డులు ఒక పాతిక వెచ్చించి తీసుకున్నాను. వీటిని గనక ఆవిడ చూసిందంటే యిల్లుదాటి బయటికిపోవు. అందువల్ల జాగ్రత్తగా తెచ్చి నా డ్రాయర్ సొరుగులో పెట్టేశాను.

సాయంత్రం అయిదింటికి బట్టలేసుకుని తయారయ్యాను. అయితే ఏం లాభం?



ఆవిడ ఆ డ్రాయర్ మీదే కూర్చుని వుపన్యాసం దంచుతోంది.

"మన రేడియో పాడయిపోయింది. కర్ణకఠోరంగా వినబడుతూంది. మీరు దీన్ని బాగుచేయించినా సరే. లేకపోతే ఇది అమ్మేసి యింకోటి కొన్నా సరే. మీరు ఎన్నిసార్లు చెప్పించినా వినిపించుకోరు. మీరేమో షికార్లుకొడుతూంటారు. ఇంట్లో మేము కాలక్షేపం కాక చేతులు నలుపుకుంటూ కూర్చోవాలి?...

"ఏమిటి నీ గొడవ. ఇప్పుడేమంటావు?"

"అంతే లెండి మా వన్నీ గొడవలు. బయట తిరిగేవారికి ఏం తెలుస్తుంది మా బాధ. మీరుకూడ యింట్లో కూర్చుంటే తెలుస్తుంది."

"అయితే నీ ఎదురుగుండా గోళ్లు గిల్లుకుంటూ కూర్చోమంటావా?"

"ఆ మాట నేనన లేదు."

"అయితే ఎందుకొచ్చిన తగాదా. లోపలికెళ్లి నీ పని చూసుకో? అన్నా విసుగ్గా.

అదసలే కోలాంతకురాలు. ఏమనుకుందో ఏమో మాట్లాడకుండా వెళ్లిపోయింది. అమ్మయ్య అనుకుని రికార్డులు చిక్కించుకుని రెండడుగులు వేశాను.

"ఏమిటది?"

చచ్చాను. హరి దీని తస్సాదియ్యా! నేను చేసేదంతా పసిగడుతుంది కాబోలు.

"ఏం. .లేదు లే" అన్నా బెరుగ్గా.

"ఏమీ లేదంటి? నేను చూడలేదనుకుంటున్నారా" అంటూ చేతిలోంచి లాక్కుని వాటిమీద పేర్లు చూడబోయి హిందీగాని, యింగ్లీషుగాని రాని కారణంచేత తెల్ల మొహంవేసింది.

"నేను చెప్పలా? అవి ఏవో పిచ్చి రికార్డులు. మా స్నేహితుడు డబ్బిచ్చి కొనుక్కురమ్మంటే తీసుకువెళ్తున్నాను" అన్నా.

"పిచ్చివో వెర్రివో! యివాళ యిక్కడ వుంచండి పెట్టుకుని రేపు యివవొచ్చు" అన్నది.

"అబ్బే, బాగుండదు ఈ రెండు రోజులువాడిని పెట్టుకోనీ. ఆ తర్వాత మన మొహానే పారేస్తాడు" అన్నా.

"ఇప్పుడు పెట్టుకోవాలనుంది మరి!"

"అలాగంటే ఎలా? ఎల్లుండికల్లా తీసుకురానూ?" అని సముదాయించబోయాను.

"చెప్పానుకదూ? మేమంటే ఎంత నిర్లక్ష్యమో" అని బుంగమూతి వేసుకుని లోపలకుపోయింది. బ్రతుకు జీవుడా అని బయట పడ్డాను

నేను వి. ఎస్. జైన్ దగ్గరికి వెళ్ళేటప్పటికి అతను నాకోసం ఎదురు చూస్తున్నాడు.

పాపం రికార్డ పిచ్చి అనుకున్నాను. నన్ను చూసి అమాంతంగా ఎగబడి వాటిని లంకించుకుని గ్రామఫోనుకూ, వాటికీ నేస్తం కలిపాడు. అంతవరకూ ఒక్క మాట కూడ మాట్లాడలేదు.

"కొనినే తెచ్చారేం? యింకా లేవా?

నాక్కొంచం చిరాకు కలిగింది. పగిలిపోయాయి" అన్నా. అదంతటితో సమిసిపోతుం దనుకున్నా.

"పగిలిపోయాయా? అన్నీనా?"

"అవును అన్నీనూ."

"అరె...ఎలాగ?" అన్నాడు ఆశ్చర్యంగా.

బుర్రకు చక్కని వుపాయం కోసం ఆర్డర్ వేసేశాను. పాపం అది మెతకది కావటం సెకన్లలోనే మంచిమాటను అల్లేసి యిచ్చింది.

"పిల్లి తోసేసింది" అన్నా.

"మరి యివి పగల్లేదేం?"

పబ్లిక్ ప్రాసిక్యూటర్లాగ అగుపించాడు ఆ సమయంలో. మళ్ళీ బుర్రకు పని కల్పించాను

"ప్రక్కింటివారు అడిగితే యివి యిచ్చాను. అందువల్ల యివి పగల్లేదు."

ఇప్పటికి ఆయన ముఖంలో సంతృప్తి గోచరించింది. మళ్లీ చేతులు గ్రామఫోనుతో జత కలిపాడు.

మరునాడూ సాయంత్రం వెళ్లేటప్పటి "సారీ" అన్నాడు. "ఏం?" అన్నాను

"మీరిచ్చిన రికార్డులతో ఒకటి పగిలిపోయింది. వెధవ పిల్లి" అన్నాడు.

ఏమనాలో తెలియక తెల్లమొహం వేశాను. అతనే అన్నాడు "కొనిస్తాను లెండి. మీరేమీ అనుకోరనుకుంటాను"

"పర్వా లేదు. దానికేముంది లెండి" అన్నా. ఆయనేం మాట్లాడలేదు. ఆ రికార్డు పట్టుకుని యింటికి వచ్చేశాను. రాగానే నాచేతులో రికార్డు అందుకుంది ఆవిడ. ఆవిడ ముఖంలో సంతోషం గోచరించింది.

అయిదు నిమిషాలుగడిచింది "ఇదేమిటే, ఒకటి తక్కువ తీసుకొచ్చారేం?"

ఆరిదిని తస్సాదియ్యా, వెళ్లేటప్పుడు

కుష్ఠు ★ బొల్లి

వగైరా మేహమచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు, గ్యారంటి చికిత్స, క్యాటలాగు ఉచితం. జి. వి. రెడ్డి అండ్ కో., (రిజిష్టర్డు) "భాస్కరాశ్రమము" గోపాలపురం, తూ. గోదావరి.

లెక్క వేసిందన్నమాట. "ఏమో ఎందుకని వుంచుకున్నాడో, పోన్లే" అన్నా.

"పోన్లే ఏమిటి. ఒకసారి అడిగి తీసుకురండి మళ్లీ యిచ్చేసేదేగా" అంది.

"సరేలే" అన్నా.

అన్నానేగాని అడగలేకపోయాను. వారం రోజులు గడిచాయి. అతనా వూసే ఎత్తటల్లేదు. ఇంట్లో ఆవిడపోరు ఎక్కువయిపోయింది. చూస్తూ చూస్తూ నాలుగు రూపాయల వస్తువుకోసం మాట జారవిడువలేకుండా వున్నాను. అయినా అది వదులుకోవాలని నాకూ కడలేదాయె.

ఆ రోజు సాయంత్రం బయలుదేరాను. "ఏమండోయి. ఇవాళయినా తీసుకురండి. రేపు అన్నీ కలిపి యిచ్చెయవచ్చు" ఆవిడగారు జ్ఞప్తిచేసింది. బయటికొచ్చాను. అయినా ఎవరి రికార్డుకోసమో యీవిడకింత ఆరాటమెందుకంట? మరయితే యింకో చిక్కుకూడా వచ్చిందే. ఈ రికార్డు మళ్ళీ ఎక్కడకు తీసుకుపోవటం? ఎక్కడకో ఎందుకు? యింట్లోనే వుంచవచ్చు. ఇంట్లో పెడితే "ఎన్నాళ్లకి మీ స్నేహితుడికివ్వరేం?" అని ప్రశ్న వస్తుంది కదా. అందువల్ల వాడికక్కర్లేదుటలే అని చెప్పినా సరిపోతుంది అయినా అప్పుడు అసలు సంగతి చెప్పేసినా యిబ్బంది వుండదు.

నేను వెళ్ళగానే చిరునవ్వుతో ఆహ్వానించాడు. అతనకూడా టాయలెట్ అయి వచ్చిం తర్వాత యిద్దరం షికారు బయల్దేరాం.

మధ్య దారిలో ఎంతో కష్టంమీద బిడియంగా అడిగాను. "మాడండి ఆ రికార్డు విషయం ఏం చేశారు?" అడిగానే కాని చాల నొచ్చుకున్నాను.

మిస్టర్ జైన్ నవ్వుతూ అన్నాడు "సారీ నేనా విషయం ఎప్పుడో మరిచిపోయాను. రేపు కొనిస్తాను లెండి."

మాట పోగొట్టుకున్నానే అని కించగా వుంది లోపల. అందువల్ల "మాడండి. నాకు పెద్ద ఆరాటమేమీ లేదు కాని యీ ఆడవాళ్లతో విషయం బహు పేచీసుమండీ. అసలు సంగతి యీ రికార్డు మా ఆవిడ తన స్వంతడబ్బుతో కొనుక్కున్నది లెండి" అన్నాను సమర్థించుకుంటూ.

"అవునవును" అన్నాడతను.

సగం భారం దిగిపోయినట్లుంది. కాని యిలాంటి సమయాలలో నే చేసిన పొరపాటును కప్పిపుచ్చుకోటానికి ప్రయత్నాలు జరుగుతూ వుంటవి. అది మానవ సహజం. నేనూ మానవుణ్ణే కాబట్టి ప్రక్కనున్న కాఫీహోటల్లోకి జొరబడి రూపాయి అరణాలు అర్పించుకున్నాను.

మరునాడు సాయంత్రం బయలుదేరబోయే సమయంలో ఆవిడ కాస్త గట్టిగా చెప్పింది. రికార్డు తెస్తే బంగాళదుంపల వేపుడుచేస్తానంది. నిజంగా నాకు నోరూరింది. లొట్టలేసుకుంటూ బయలుదేరాను. వెళ్లాను. మామూలుగా మాట్లాడాను. కాని అతను రికార్డుసంగతి ఎత్తడే? కృంగిపోయాను. నిజంగా అతనిమీద అమితమయిన కోపం వచ్చేసింది.

"ఇక వస్తానండి" లేచాను రాత్రి ఏడింటికి. భగభగ మండిపోతోంది. ఆకలితో కాదు. కోపంతో.

"వెళ్తున్నారా? అరే. ఆ సంగతే మర్చిపోయానే" అని లోపలికి పోయాడు. ఆత్రంగా చూస్తున్నాను. వచ్చాడు. ఈసారి చేతిలో రికార్డు వున్నది.

"ఆలశ్యమయినందుకు క్షమించండి. ఇదిగో" అని అందిచ్చాడు.

"థ్యాంక్సు" అని చెప్పివచ్చేశాను. పాపం అనవసరంగా ఆగ్రహపడ్డాను. మనిషి మంచి మర్యాదస్తుడు, స్నేహపాత్రుడూను, అనుకున్నాను. ఇంటికి

ఆవిడ రికార్డు అందుకుంది "నాకు తెలుసు. మీరు తెస్తారని" అంటో. అంటే నేను బంగాళదుంపల వేపుడుకోసం ఎటువంటి పనయినా చేస్తానని నమ్మకం. కుర్చీలో కూలబడ్డాను.

ఆవిడ నిమ్మదిగా గ్రామఫోను మూత తీసింది. కీయిచ్చింది. పిన్ను పెట్టింది. రికార్డు ఎక్కించింది. పెట్టేసింది.

వినబోతున్నాను—

"యక్ దిల్ కే తుక్ డే హజార్ హుయే"

వినిపించింది—

"నాచో నాచో ప్యారే మన్ కె మోర్" ★

పోటీ నెం. 27

గెలవండి! రు. 45,000 గెలవండి!!

134

గవర్నమెంటు రిజిష్టర్డ్ ఫరం నెం. 342

ముగింపు తేదీ **18-9-51** ఫలితములు **30-9-51**

మా సీలు ఆన్సరుతో పూర్తిగా సరిపోయే ప్రతి కరెక్టు ఎంట్రీకి రు. 4,500 లు మొదటి రెండు వరుసలు కరెక్టు ఎంట్రీకి రు. 100, మొదటివరుస కరెక్టు ఎంట్రీకి రు 25 మొదటి వరుసలో మొదటి 1 అంకె కరెక్టు ఎంట్రీకి రు. 5 వంతున గ్యారంటీ బహుమతులు యివ్వబడును. పై చతురములో 26 మొదలు 41 వరకు గల అంకెలను నిలువు అడ్డము ఐ మూలలలో ఎటుకూడినా 134 వచ్చునట్లు పూర్తిచేయాలి. ఒక అంకె ఒకేసారి వాడాలి.

ప్రవేశరుసుము: చతురము ఒక్కటికి ఒక్కరూపాయి. లేక 6 చతురముల సెట్టుకు రు 5 లు వంతున ఎన్ని చతురములైనా, తెల్లకాగితము మీదవ్రాసి, ప్రవేశరుసుము మనియార్డరు ద్వారాగాని, క్రాస్ చేయని ఇండియన్ పోస్టల్ ఆర్డరు ద్వారాగాని పంపాలి. **M. O.** ద్వారా పంపితే పోస్టు రశీదుగూడా జతపర్చాలి. 18వ తేదీన గూడా పోటీదార్లు చతురములు పంపవచ్చు. పోటీ విషయంలో వుత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు. పోటీకి సంబంధించిన అన్ని విషయములలోనూ మా నిర్ణయమే ఖాయమైనది. న్యాయబద్ధమైనది ఇతర నిబంధనలు మామూలే.

26-వ పోటీకి సొల్యూషన్:

మొ॥ వరుస 30, 36, 37, 27; రెండవ వరుస 33, 31, 26, 40; మూ॥ వరుస 28, 38, 35, 29; నా॥ వరుస 39, 25, 32, 34.
ప్రయిజు లిస్టులు పోటీదార్లకు పంపబడినవి.

KISHORE PUZZLES No 27 (A.), 5-A, Leonad St., Royapettah, MADRAS-14.